(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 178 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 07-04-2026 పేజీలు : 6 Digital Edition



# హామీలు నెరవేరుస్తున్నాం

## మేం పాలకులం కాదు..ప్రజా సేవకులం

- మేం పాలకులం కాదు..ప్రజా సేవకులం
-- ఆదిలాబాద్ ప్రజల గుండెల నిండా అభిమానం
-- ప్రతి రెండు నెలలకోసారి వస్తాం.. నిధులు ఇస్తాం
-- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి
-- తుమ్మిడిహెట్టి, ప్రాణహిత నిర్మాణానికి సర్వే : పిప్రి గ్రామ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
-- రూ.225 కోట్లతో బాసర సరస్వతీ ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి: 2లో



## అధికారం అంటే గొప్ప బాధ్యత: మల్లు భట్టి

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా పిప్రి బహిరంగ సభలో మాట్లాడుతూ, 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నామని, తమకు అధికారం అంటే హోదా కాదు, బాధ్యత అని ఆయన అన్నారు. 2లో



## బంజారా నేతలతో కల్వకుంట్ల కవిత భేటీ..
## తన పార్టీకి అండగా ఉండాలని విన్నపం
## షార్ట్స్‌లో చూడండి

తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేపుతూ, ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన వ్యూహాలకు పదును పెడుతున్నారు. అన్ని వర్గాల మద్దతు కూడగట్టే పనిలో భాగంగా, ఈరోజు ఆమె హైదరాబాద్‌లో బంజారా సామాజిక వర్గ ప్రముఖులతో భేటీ అయ్యారు.



## తులం బంగారం హామీపై
## మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై రాజకీయ దుమారం కొనసాగుతున్నవేళ... రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వానికి రెండున్నరేళ్లు పూర్తవుతున్న తరుణంలో, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. 2లో

## సీఎం రేవంత్ రెడ్డిపై
## హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ శివారులోని కోహెడ పండ్ల మార్కెట్ భూములపై ముఖ్యమంత్రి కన్నుపడిందని ఆరోపించారు. ఎక్కడైనా భూములు కనిపిస్తే చాలు వాటిని అమ్మివేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2లో

## విశాఖలో గూగుల్ డేటా సెంటర్...
## ఈ నెల 28న చంద్రబాబు శంకుస్థాపన



ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్.. విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 28న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మెగా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. 2లో



## నైజీరియాలో
## దాడులు..ఏడుగురు మృతి

హైదరాబాద్: ఆదివారం ఈస్టర్ నాడు నైజీరియాలోని రెండు చర్చిలపై దుండగులు దాడులు జరపగా ఏడుగురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి అవోన్ జిల్లా కౌన్సిలర్ మార్క్ బావా తెలిపిన వివరాల ప్రకారం.. మొదట నైజీరియాలో ప్రసిద్ధి చెందిన ఎసిడబ్ల్యు చర్చి, సెయింట్ అగస్టిన్స్ కాథలిక్ చర్చిలను గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చుట్టుముట్టారు. 2లో



## ఇరాన్‌కు భారీ షాక్..
## ఐఆర్‌జీసీ ఇంటెలిజెన్స్ చీఫ్ మృతి

హైదరాబాద్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్‌కు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా, ఇజ్రాయెల్ దళాలు సంయుక్తంగా జరిపిన వైమానిక దాడిలో ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇంటెలిజెన్స్ చీఫ్, మేజర్ జనరల్ సయ్యద్ మజీద్ ఖదేమీ మరణించారు. 2లో

## బంజారా నేతలతో కల్వకుంట్ల కవిత భేటీ.. తన పార్టీకి అండగా ఉండాలని విన్నపం

షార్ట్స్‌లో చూడండి

తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేపుతూ, ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన వ్యూహాలకు పదును పెడుతున్నారు. అన్ని వర్గాల మద్దతు కూడగట్టే పనిలో భాగంగా, ఈరోజు ఆమె హైదరాబాద్‌లో బంజారా సామాజిక వర్గ ప్రముఖులతో భేటీ అయ్యారు.

రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత... ఆయనతో పాటు పలువురు బంజారా ప్రముఖులతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. తన కొత్త రాజకీయ ప్రయాణానికి మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఆమె వారిని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మంత్రివర్గంలో బంజారాలకు ప్రాతినిధ్యం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయమని ఆమె పేర్కొన్నారు.తమ పార్టీలో బంజారాలకు తగిన ప్రాధాన్యత ఇస్తామని, వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రముఖుల నుంచి సలహాలు, సూచనలు కోరుతున్నామని కవిత అన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలనుకునే బంజారా యువతను, నేతలను తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కవిత పిలుపునిచ్చారు.

## అధికారం అంటే గొప్ప బాధ్యత: మల్లు భట్టి

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లా పిప్రి బహిరంగ సభలో మాట్లాడుతూ, 'పీపుల్స్ మార్చ్' పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నామని, తమకు అధికారం అంటే హోదా కాదు, బాధ్యత అని ఆయన అన్నారు. కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు.ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ. 5 లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని తీసుకువచ్చామని, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వేగంగా సాగుతోందని చెప్పారు. సామాజిక అంతరాలు లేని సమాజం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్' నిర్మిస్తున్నామని తెలిపారు. ఆదాయాన్ని సృష్టించి, ఆ సంపదను ప్రజలకే పంచడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నాడు పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నూటికి నూరు శాతం అమలు చేస్తామని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ శివారులోని కోహెడ పండ్ల మార్కెట్ భూములపై ముఖ్యమంత్రి కన్నుపడిందని ఆరోపించారు. ఎక్కడైనా భూములు కనిపిస్తే చాలు వాటిని అమ్మివేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలోని కోహెడ పండ్ల మార్కెట్ స్థలాన్ని సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వాలు రైతుల కోసం పనిచేయాలి తప్ప దళారుల కోసం కాదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో మార్కెట్ భూసేకరణలో భాగంగా రూ.10 కోట్లు రైతులకు ఇప్పించామని, కోహెడలో ప్రపంచ అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ కట్టాలని భావించామని తెలిపారు. వెయ్యి కోట్ల రూపాయలతో డీపీఆర్ తయారు చేశామని, వందేళ్లను దృష్టిలో పెట్టుకుని మార్కెట్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.

## గ్యాస్ కొరతపై చమత్కారంగా స్పందించిన సీపీఐ నారాయణ

దేశంలో నెలకొన్న వంట గ్యాస్ కొరత, పెరుగుతున్న ధరలపై సీపీఐ సీనియర్ నేత నారాయణ చమత్కారంగా స్పందించారు. తన ఇంట్లో గ్యాస్ అయిపోవడంతో కనీసం కాఫీ, టీ కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందని, కేవలం పండ్లు తింటూ కాలం వెళ్లదీయాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "పరిస్థితి లంకలో బాపనయ్యలా తయారైంది" అంటూ వ్యాఖ్యానించిన నారాయణ, ఇది కేవలం తన సమస్య మాత్రమే కాదని, దేశవ్యాప్తంగా సామాన్యులందరూ ఎదుర్కొంటున్న సమస్య అని పేర్కొన్నారు.

ఇదే సమయలో ప్రధాని మోదీపై ఆయన విమర్శలు గుప్పించారు. ఒకవైపు గ్యాస్ అందుబాటులో ఉందని మోదీ అబద్ధాలు చెబుతుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం ప్రజలు ఖాళీ సిలిండర్లతో ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాల వల్ల తలెత్తిన యుద్ధ వాతావరణం గ్యాస్ సంక్షోభానికి కారణమని విశ్లేషించారు. భారత విదేశాంగ శాఖ యుద్ధాన్ని ఆపాల్సింది పోయి, బాధితులను బతిమాలడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. "అంగట్లో అన్నీ ఉన్నాయి కానీ అల్లుడి నోట్లో శని" అన్న సామెతను గుర్తు చేస్తూ, ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా, సామాన్యుల ఇళ్లలో పొయ్యి వెలగని పరిస్థితికి కేంద్ర వైఫల్యమే కారణమని నారాయణ ధ్వజమెత్తారు.

## ఇరాన్‌కు భారీ షాక్.. ఐఆర్‌జీసీ ఇంటెలిజెన్స్ చీఫ్ మృతి

హైదరాబాద్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్‌కు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా, ఇజ్రాయెల్ దళాలు సంయుక్తంగా జరిపిన వైమానిక దాడిలో ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇంటెలిజెన్స్ చీఫ్, మేజర్ జనరల్ సయ్యద్ మజీద్ ఖదేమీ మరణించారు. సోమవారం తెల్లవారుజామున ఈ దాడి జరిగినట్లు ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ ఘటనపై ఐఆర్‌జీసీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఇది నేరపూరిత ఉగ్రవాద దాడి అని, ఈ దాడిలో ఖదేమీ 'షహీద్' అయ్యారని పేర్కొంది. అయితే, దాడి ఎక్కడ జరిగిందనే ప్రదేశాన్ని మాత్రం ఐఆర్‌జీసీ వెల్లడించలేదు. ఇరాన్ భద్రతా వ్యవస్థలో అత్యంత శక్తివంతమైన నిఘా విభాగానికి ఖదేమీ నాయకత్వం వహిస్తున్నారు.ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి జరుగుతున్న దాడుల్లో ఇరాన్ అనేక మంది ఉన్నతాధికారులను కోల్పోయింది. గత నెలలోనే ఇరాన్ సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజానీ, ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్‌లను ఇజ్రాయెల్ దళాలు హతమార్చాయి. అంతకుముందు ఐఆర్‌జీసీ చీఫ్ మహమ్మద్ పక్‌పూర్, బసీజ్ ఫోర్స్ చీఫ్ ఘోలామ్‌రెజా సొలైమానీ వంటి కీలక నేతలు కూడా ఈ దాడుల్లో మరణించారు.

# హామీలు నెరవేరుస్తున్నాం

- మేం పాలకులం కాదు..ప్రజా సేవకులం
-- ఆదిలాబాద్ ప్రజల గుండెల నిండా అభిమానం
-- ప్రతి రెండు నెలలకోసారి వస్తాం.. నిధులు ఇస్తాం
-- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి
-- తుమ్మిడిహెట్టి, ప్రాణహిత నిర్మాణానికి సర్వే : పిప్రి గ్రామ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
-- రూ.225 కోట్లతో బాసర సరస్వతీ ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పాలకులుగా కాకుండా ప్రజా సేవకులుగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన తీసుకురావడానికి చేసిన పోరాటంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సోమవారం సీఎం పర్యటనలో భాగంగా నిర్మల్ జిల్లా బాసరలో రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయం పునర్నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. మనుమడికి ఆలయంలో అక్షరభ్యాసం చేయించారు. అనంతరం రూ.1,250 కోట్లతో బోథ్ నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో 'ప్రజాపాలన-ప్రగతిబాట' బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.పోరాటయోధుడు కుమురంభీం స్ఫూర్తితో ప్రజాపాలన తీసుకురావడానికి పోరాటాల పురిటిగడ్డ ఇంద్రవెల్లి నుంచి టీపీసీసీ నాయకుడిగా యాత్ర ప్రారంభిస్తే సీఎల్పీ నేతగా భట్టి విక్రమార్క పిప్రి గ్రామం నుంచి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టారని గుర్తు చేశారు. ఆనాడు ప్రజలకు ఇచ్చిన హామీలను నేడు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజల గుండెల నిండా అభిమానం ఉందని, మహబూబ్‌నగర్‌ను ఏ విధంగానైతే అభివృద్ధి చేస్తానో ఆదిలాబాద్‌ను కూడా అదే విధంగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. రాబోయే గోదావరి పుష్కరాలకు నిధులు కేటాయించడంతోపాటు బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధిలో భాగంగా మొట్టమొదటిగా గూడెం సత్య నారాయణ స్వామి ఆలయానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా త్వరలోనే గిరిజన యునివర్సిటీ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. జిల్లాలు పారిశ్రామికపరంగా, పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపర్చడమే కాకుండా 2034 నాటికి విద్యాకేంద్రంగా ఆదిలాబాద్‌ను తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి వస్తానని, వచ్చిన ప్రతిసారీ నిధులు కేటాయిస్తానని చెప్పారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించిన సీఎం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని, ఇందుకు రూ.10వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.22,500 కోట్లతో 4.5లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని చెప్పారు. ఇప్పటివరకు రూ.5,400 కోట్లు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఎంపీ గొడెం నగేష్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జుపటేల్, అనిల్‌జాదవ్, రామారావ్ పటేల్, మహేశ్వర్‌రెడ్డి, ప్రేంసాగర్‌రావ్, కలెక్టర్లు రాజర్షి షా, అభిలాష అభినవ్, హరిత, కుమార్ దీపక్, ఎస్పీలు అఖిల్ మహాజన్, జానకి షర్మిల, ఉమ్మడి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తులం బంగారం హామీపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై రాజకీయ దుమారం కొనసాగుతున్నవేళ... రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వానికి రెండున్నరేళ్లు పూర్తవుతున్న తరుణంలో, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఒక యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, ఇప్పటికే మెజారిటీ హామీలను అమలు చేశామని, మిగిలినవన్నీ ఈ ఐదేళ్ల పదవీ కాలంలోనే నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా తులం బంగారం హామీని కూడా త్వరలోనే నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్ పార్టీ కావాలనే '420 హామీలు' అంటూ ప్రజలను పక్కదారి పట్టిస్తోందని, వారి జిమ్మిక్కులను ప్రజలు నమ్మరని మంత్రి ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం ప్రాక్టికల్‌గా ఉంటూ ఆచరణాత్మక పథకాలను రూపొందిస్తోందని, కొద్దిగా ఆలస్యమైనా ప్రతి మాటనూ నిలబెట్టుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. సీఎం ఒక కెప్టెన్‌లా అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని, కేబినెట్ అంతా ఐక్యంగా ఉందని క్లారిటీ ఇచ్చారు. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకోవద్దని ప్రతిపక్షాలకు హితవు పలికారు.

## విశాఖలో గూగుల్ డేటా సెంటర్... ఈ నెల 28న చంద్రబాబు శంకుస్థాపన

ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్.. విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 28న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మెగా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ కూడా హాజరుకానున్నారు.గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్, అదానీ ఇన్‌ఫ్రా సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టనున్నాయి. ఈ డేటా సెంటర్ కోసం మొత్తం 15 బిలియన్ డాలర్లు (సుమారు రూ.1.27 లక్షల కోట్లు) పెట్టుబడిగా పెట్టనున్నారు. దీనిని 1000 మెగావాట్ల సామర్థ్యంతో అభివృద్ధి చేయనున్నారు. శంకుస్థాపన అనంతరం నిర్మాణ పనులు అధికారికంగా ప్రారంభమవుతాయి.

ఈ భారీ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విశాఖ పరిధిలోని మూడు ప్రాంతాల్లో 601.4 ఎకరాల భూమిని కేటాయించింది. వీటిలో తర్లువాడ, రాంబిల్లి, అడవివరం ప్రాంతాలు ఉన్నాయి. ప్రస్తుతం తర్లువాడలో స్థలాన్ని చదును చేసే పనులు కూడా జరుగుతున్నాయి.

ప్రభుత్వ లక్ష్యం ప్రకారం, ఈ ప్రాజెక్టును 2028 జులై నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. ఈ డేటా సెంటర్ ఏర్పాటుతో విశాఖ నగరం టెక్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందడంతో పాటు, వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఐటీ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొంటారని తెలుస్తోంది.

## నైజీరియాలో దాడులు..ఏడుగురు మృతి

హైదరాబాద్: ఆదివారం ఈస్టర్ నాడు నైజీరియాలోని రెండు చర్చిలపై దుండగులు దాడులు జరపగా ఏడుగురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి అవోన్ జిల్లా కౌన్సిలర్ మార్క్ బావా తెలిపిన వివరాల ప్రకారం.. మొదట నైజీరియాలో ప్రసిద్ధి చెందిన ఎసిడబ్ల్యు చర్చి, సెయింట్ అగస్టిన్స్ కాథలిక్ చర్చిలను గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చుట్టుముట్టారు. చర్చికి వచ్చిన వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల వల్ల ఏడుగురు మృతి చెందారు. గ్రామీణ ప్రాంతాల్లో టెలికమ్యూనికేషన్ల మౌలిక సదుపాయాలు సరిగ్గా లేకపోవడం వల్ల భద్రతా దళాలకు త్వరగా ఈ ఘటనకు సంబంధించిన సమచారం అందలేదు. దీంతో దుండగులు రెచ్చిపోయారు. ఈ ఘటనపై నైజీరియా కాథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్ (సిబిసిఎన్) విచారం వ్యక్తం చేసింది.కాగా, ఈ ఘటనపై సిబిసిఎన్ అధ్యక్షుడు మాథ్యూ మ్యాన్-ఓసోన్డాగోసో విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన జరగడానికి పేలవమైన పాలన కారణమని ఆయన తీవ్రంగా ఆరోపించారు. స్వార్థం, బంధుప్రీతి, మతతత్వం, దేశ ఉమ్మడి శ్రేయస్సుపట్ల నిజమైన నిబద్ధత లేకపోడమే ఈ పరిస్థితి కారణమని ఆయన విమర్శించారు. నైజీరియాలోని మధ్య, వాయువ్య ప్రాంతాలలో నిరంతరం మతపరమైన దాడులు జరుగుతూనే ఉంటాయి. సాహెల్ ప్రావిన్స్‌లోని ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధం ఉన్న గ్రూపుల చర్యల వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.

## రైతులను ఖాళీ చేయించొద్దు

హైదరాబాద్:

రంగారెడ్డి జిల్లాలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రహదారి నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ విషయంలో రైతులకు హైకోర్టు ఉపశమనం కల్పించింది. ఆమన్‌గల్ ప్రాంతంలో మీర్‌ఖాన్‌పేట ఔటర్ రింగు రోడ్ నుంచి రీజినల్ రింగు రోడ్ వరకు చేపట్టనున్న పనుల కోసం భూములు స్వాధీనం చేసుకునే ప్రక్రియలో అవార్డు ప్రకటించే దశ వచ్చే వరకు భూ యజమానులను ఖాళీ చేయించొద్దని హైకోర్టు సోమవారం స్పష్టం చేసింది. కోర్టును ఆశ్రయించిన 30 మంది రైతులకు చెందిన 61 ఎకరాల భూమికి ఈ ఆదేశాలు వర్తిస్తాయని తెలిపింది. యాచారం, కడ్తాల్, ఆమన్‌గల్ మండలాల్లోని పలు గ్రామాల్లో మొత్తం 554.34 ఎకరాల భూసేకరణకు జారీ చేసిన నోటిఫికేషన్లను సవాల్ చేస్తూ అన్నెపు జంగయ్యతోపాటు మరికొందరు పిటిషన్ దాఖలు చేశారు.విచారణలో పిటిషనర్ల తరఫు న్యాయవాది భూసేకరణ చట్ట ప్రక్రియలను పాటించలేదనీ, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోలేదని వాదించారు. భూయజమానులకు అభ్యంతరాలు చెప్పే అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ తరఫున అడ్వకేట్ జనరల్ ఎ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ మొత్తం భూసేకరణలో కొంత భాగంపైనే వివాదం ఉందనీ, కొంత భూమికి ఇప్పటికే పరిహారం చెల్లించినట్టు వివరించారు. పరిహారం చెల్లించిన తర్వాతే స్వాధీనం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ వాదనలు పరిశీలించిన జస్టిస్ ఎన్‌వి శ్రవణ్‌కుమార్ పరిహారం చెల్లించే వరకు భూముల నుంచి రైతులను పంపకూడదని తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేశారు. పూర్తి వివరాలతో కౌంటర్లు సమర్పించాలని ప్రభుత్వానికి సూచిస్తూ తదుపరి విచారణను జూన్ ఎనిమిదో తేదీకి వాయిదా వేశారు.అప్పీల్‌పై 30లోగా నిర్ణయం తీసుకోండి : హైకోర్టురిజిస్టర్డ్ రాజకీయ పార్టీల జాబితా నుంచి తొలగించిన విషయంపై దాఖలైన అప్పీల్‌ను ఈనెల 30లోగా పరిష్కరించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. ఆలిండియా ఆజాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సహనాజ్ తబస్సుమ్ దాఖలు చేసిన పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జిఎం మొహియుద్దీన్‌ల బెంచ్ సోమవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది మాట్లాడుతూ తమ పార్టీ పేరును జాబితా నుంచి తొలగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అప్పీల్ ఇచ్చినప్పటికీ, దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. పిటిషనర్ అప్పీల్‌ను పరిశీలిస్తామని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం అప్పీల్‌పై ఈనెలాఖరులోగా తుది నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ కేసును ముగించింది.పీఎస్ ర్యాంకింగ్‌పై వివరణ ఇవ్వండి : హైకోర్టుశామీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు దేశవ్యాప్తంగా ఏడో స్థానం కేటాయింపుపై వివరణ ఇవ్వాలని హైకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై లోకహిత సొసైటీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఈవి వేణుగోపాల్ సోమవారం విచారించారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ ఆ పోలీస్ స్టేషన్ పనితీరు తగిన స్థాయిలో లేదనీ, దర్యాప్తుల్లో లోపాలు ఉన్నాయనీ, ఫిర్యాదుల స్వీకరణలోనూ నిర్లక్ష్యం ఉందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానం, దేశ స్థాయిలో ఏడో ర్యాంకు ఇవ్వడం సరైంది కాదని పేర్కొన్నారు. ఈ వాదనలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి కేంద్ర హోంశాఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, విజిలెన్స్ కమిషనర్ చేశారు. పూర్తి వివరాలతో కౌంటర్లు సమర్పించాలని ఆదేశించారు. విచారణను ఈనెల 20వ తేదీకి వాయిదా వేశారు.

## బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా పై చర్య.....

-- బోనకల్ సబ్-ఇన్‌స్పెక్టర్ పొదిలి వెంకన్న...

బోనకల్ ఏప్రిల్ 06 ప్రజా వేదిక ప్రతినిధి:




ఖమ్మం జిల్లా బోనకల్ మండలం పరిధిలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మల్కాపురం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు టిప్పర్లు బోనకల్ పోలీసులు పట్టుకున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు, బోనకల్ ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఈ రెండు టిప్పర్లు అనుమానాస్పదంగా కనిపించడంతో ఆపి తనిఖీ చేయగా,వాటిలో ఎలాంటి చట్టబద్ధ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించారు.ఈ ఘటనపై సంబంధిత టిప్పర్స్ యజమానులు, డ్రైవర్లు మరియు మధ్యవర్తులపై (7 సభ్యులు) కేసు నమోదు చేసి, టిప్పర్లు స్వాధీనం చేసుకున్నారు.అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.బోనకల్ పోలీసులు ప్రజలను కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు.ఇట్లు బోనకల్ సబ్-ఇన్‌స్పెక్టర్ పోధిల.వెంకన్న.

## బోనకల్ గ్రామం లో బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు.

బోనకల్ ఏప్రిల్ 06 ప్రజావేదిక ప్రతినిధి:



స్థానిక బోనకల్లోని పంచాయత్ ఆఫీస్ ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి బోనకల్ మండల నాయకులు పూలదండతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ,ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో, ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి, ఆశయాలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం చాలా నేటి సమాజంలో ఒక గొప్ప సంఘ సంస్కర్త,భారత మాజీ ఉప ప్రధాని, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మరియు దళిత నాయకుడు బాబు జగ్జీవన్ రామ్119వ జయంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న ఘనంగా జరుపుకుంటారు."బాబూజీ"గా ప్రసిద్ధి చెందిన ఆయన, అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడారు. ఆయన 1908 ఏప్రిల్ 5న బీహార్‌లో జన్మించారు.బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేకత.. భారత చరిత్రలో అత్యధిక కాలం (30 సంవత్సరాలకు పైగా) కేంద్ర మంత్రిగా పనిచేసిన రికార్డు ఆయన పేరిట ఉంది. వారి సేవలు భారత ఉప ప్రధానిగా, రక్షణ మంత్రిగా (1971 యుద్ధ సమయంలో), వ్యవసాయ మంత్రిగా (హరిత విప్లవం సమయంలో) కీలక పాత్ర పోషించారు.వారి ఆశయం కుల రహిత సమాజ స్థాపన మరియు అంటరానితనం నిర్మూలనకు జీవితాంతం కృషి, వారి సేవలు ఎన్నటికీ మరువ లేనిది.ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ ఉప సర్పంచ్ బానోత్ కొండ, బోనకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తోటపల్లి స్వామి, నెంబర్ పోటు వెంకటేశ్వర్లు, ముత్తుస్వామి, రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ మండలంలో ఉపాధి హామీ పని చేసిన కూలీలందరికీ వెంటనే డబ్బులు చెల్లించాలి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ




బోనకల్ ఏప్రిల్ 06 ప్రజావేదిక ప్రతినిధి:

బోనకల్‌మండల నాయకులు,పెద్దప్రోలు,వెంకటేశ్వర్లు,మండల,వ్యాప్తంగా, ఉపాధి హామీ పని చేసిన కూలీలందరకు డబ్బులు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం, చేసిన పనులకు కూడా రోజులు నెలల తరబడి పేదలు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందని ఆయన విమర్శించారు.గత సంవత్సరం చేసిన వారికి కూడా కొందరికి డబ్బులు పడలేదని ఉపాధి హామీ పని అంటేనే విరక్తి కలిగే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు తక్షణం జోక్యం చేసుకొని తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.ప్రజలు పనులు చేస్తే ఇంతవరకు ఇవ్వకపోతే పేదల ఎట్లా బతకాలని ప్రశ్నిస్తున్నాం అవినీతి అక్రమాలు కూడా జరుగుతున్నాయని విమర్శలు ఉన్నాయని కూలీలకు చెందాల్సిన డబ్బులు కూడా అక్రమ మార్గాలలో కాజేస్తున్నారని నెలలు తరబడి కాలయాపన చేయటం మూలంగా అక్రమాలు జరిగే అవకాశం ఉంది కొందరు వారం రోజులు పది రోజులు చేసిన పనులకు అసలు రావటం లేదని కూలీలు ఆరోపిస్తున్నారు తక్షణమే పై అధికారులు స్పందించి కూలీలందరకు డబ్బులు చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.

## తిరుమలాయపాలెం మండలంలో ఘనంగా బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

-బిజెపిమండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్

తిరుమలాయపాలెం ఏప్రిల్ 6 ( ప్రజా వేదిక) న్యూస్ ప్రతినిధి:



తిరుమలాయపాలెం మండలం లో కాకరవాయి సుబ్లేడు బచ్చోడు పాతర్లపాడు ఆయా గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ 46వ దినోత్సవ వేడుకలు సందర్భంగా బిజెపి జెండాలను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ నెలలో స్థాపించబడిన బిజెపి పార్టీ అటల్ బీహార్ వాజ్ పేయి ఎల్ కె అద్వానీ లాంటి మహోన్నత వ్యక్తుల సారధ్యంలో ఏర్పాటైన బిజెపి భారతదేశం లోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా విస్తరించిందని ఆయన తెలిపారు భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా దేశ ప్రజలకు ముఖ్యంగా పార్టీ కార్యకర్తలకు నాయకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

రెండు సీట్ల నుండి ప్రారంభమైన ప్రస్థానం దేశంలో అతిపెద్ద పార్టీగా అవతరించి నాలుగు పర్యాయాలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వాన్ని నడిపి 19 రాష్ట్రాలు 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ దినదినాభివృద్ధి చెందుతున్న సందర్భంగా మూల సిద్ధాంతం అయినా ఏకాత్మతా మానవతావాదం, సాంస్కృతిక జాతీయ వాదం, ప్రజాస్వామ్యం, "సబ్కాసాత్" " సబ్కా విశ్వాస్" సబ్కా వికాస్ " " సబ్కా ప్రాయాస్ "

"దేశ ప్రయోజనాలే పరమావధిగా, 'సేవయే పరమోధర్మం' అనే నినాదంతో ముందుకు సాగుతున్న భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు."

లి కార్యకర్తలు పార్టీ పునాదులు బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రతి కార్యకర్త కృషి వెలకట్టలేనిది. మీ నిస్వార్థ సేవలే పార్టీని ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా తీర్చిదిద్దాయి. లి అంత్యోదయ (చివరి వ్యక్తికి కూడా ఫలాలు అందడం) లక్ష్యంతో, నవ భారత నిర్మాణంలో వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములవుతున్న అందరికీ నేడు ప్రతి ఒక్కరికి గర్వకారణం. అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో గుండా గోవర్ధన్ దార మల్ల ఉపేందర్ ధర్మపురి సతీష్ దోసపాటి ఉపేందర్ భద్రం బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ గ్రామంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ జెండా అవిష్కరణ.

చింతకాని ఏప్రిల్ 06 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు



చింతకాని మండల పరిధిలో నాగులవంచ గ్రామంలో బిజెపి పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భాజపా మండల అధ్యక్షులు కొండా గోపి చేతుల మీదగా ఘనంగా జండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొండా గోపి గారు. మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6వ తారీఖున బీజేపీ పార్టీ ఆవిర్భవించిందని,పండిత్ దీన్ దయళ్ ఉపాధ్యాయ, శ్యామ ప్రసాద్ ముఖర్జీ లాంటి పెద్దలు పార్టీ వ్యవస్థాపకులుగా ఉండి పార్టీ నిర్మాణం చేసి, సిద్ధాంతాలకు కట్టుబడి వారి జీవితాలను త్యాగాలుచేసి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని, 1984 లో మొట్టమొదటిసారిగా జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బిజెపి పార్టీ కేవలం 2 స్థానాలు మాత్రమేగెలుచుకుని,1996-2004 మధ్యకాలం లో అటల్ బిహారి వాజ్పేయి మరియు అద్వానీ గారి నాయకత్వంలో 1996లో 13 రోజులు పాటు,1998లో 13నెలలు పాటు, 1999లో పూర్తి కాలం మూడుసార్లు కేంద్రంలో అధికారాని చేపట్టిందని, ఆ తర్వాత నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో 2014 నుండి వరసగా స్పష్టమైనలి మెజారిటీతో అధికారంలో ఉంటూ దేశ సమగ్రతను కాపాడుతూ దేశం కోసం, ధర్మం కోసం అను నిత్యం పనిచేస్తూ ఈరోజు ప్రపంచ దేశంలోనే మోడీ గారు నేతృత్వంలో అసాధ్యం కానీవి కూడా సుసాధ్యం చేస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పతంగా నిలబెడుతున్నారని అదేవిధంగా బిజెపి కార్యకర్తలు ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉంటూ, బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ సిద్ధాంతాలకి కట్టుబడి ఉండాలని, బిజెపి పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్క సామాన్య కార్యకర్తలకి పార్టీలో భవిష్యత్తు ఉంటుందని వారు మాట్లాడారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు ఇమ్మడి సత్యనారాయణ, గోదా మంగయ్య, సీనియర్ నాయకులు కోరిపల్లి శ్రీను, మద్దినేని వెంకటేశ్వర్లు, చెన్నూరి నాగచారి, జిల్లా కౌన్సిలర్ నెంబర్ ఆవులూరి శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సిద్దు మియా, ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, యువమోర్చా లినాయకులు సత్తెనపల్లి గోపి,వేముల ఎల్లయ్య, దేశిన్ని గోపాల్ రావు, బల్లి పిచ్చా రావు, చింతల తాతారావు,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంధంపల్లి పిహెచ్ సి లో పోషకాహార లోపంపై అవగాహన ర్యాలీ.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 6.

ప్రపంచ పౌష్టికాహార దినోత్సవం సందర్భంగా కొత్తపేట పంచాయతీ గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ, స్వచ్ఛమైన ఆహార అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ పాల్గొన్నారు.స్థానికులలో ఆరోగ్య స్పృహను,పోషకాహార లోపాన్ని అధిగమించడానికి, సమతుల్య ఆహారం తీసుకోవడం,పరిశుభ్రత పాటించడం,పౌష్టికాహార పద్ధతులను అవలంబించడంపై ప్రజలకు ప్రత్యేక సూచనలు అందించారు.ప్రజలలో పోషకాహార అవగాహన కోసం గంధంపల్లి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.స్వచ్ఛమైన, పోషకమైన ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను డాక్టర్ ఉస్మాన్ వివరించారు.చిన్నారులు గర్భిణీలలో పోషకాహార లోపాన్ని అరికట్టేలా అవగాహన కల్పించారు.గ్రామ ఆరోగ్య, పోషణ దినోత్సవం ద్వారా ఆరోగ్యకరమైన పద్ధతులను అనుసరించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావి విరభద్రరావు, ఆశ వర్కర్స్,ఆసుపత్రి సిబ్బంది



పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 6.



బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో సింగారం టు కాలనీలో కొమరి దుర్గాప్రసాద్ నూతన ఇందిరమ్మ ఇంటిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,కొత్తపేట సర్పంచ్ భూక్యప్రవీణ్ నాయక్ తో కలిసి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు.అలాగే ప్రతి అర్హుడికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చల్ల సురేష్,బాలరాజు,రవి, ధనసరి వీరభద్రం,సతీష్,ఉపేందర్, ప్రశాంత్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం.



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఆధ్వర్యంలో...

**చింతకాని ఏప్రిల్ 06 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు**

చింతకాని మండల పరిధిలో నరసింహాపురంగ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసింహాపురం గ్రామ సర్పంచ్ లోయ ఉపేంద్ర కొబ్బరికాయ కొట్టి పారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..తెలంగాణలో యాసంగి సీజన్ మొక్కజొన్న పంటకు మద్దతు ధర కల్పించేందుకు, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వేగంగా ప్రారంభిస్తోంది. క్వింటాలుకు ?2400-2500 మద్దతు ధరతో, పి ఏ సి ఎస్ కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయి. రైతులు దళారులను ఆశ్రయించకుండా ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకుసూచించారు. ఈ కార్యక్రమంలో నరసింహాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాటు రాయి వెంకట్రావు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశిని రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే.



**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 6.**

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో గ్రామ కాంగ్రెస్ నాయకులు దేశిని రాంబాబు తండ్రి దేశిని కొమరయ్య ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య,సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ తో కలిసి బాధితుడి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పి అంత్యక్రియలో పాల్గొన్నారు.రాంబాబు కుటుంబానికి పార్టీ తరపున ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.


## తల్లాడ లో వార్డు సభ్యుల శిక్షణ తరగతుల రెండవ బ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.



తల్లాడ, ఏప్రిల్ 6, ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి.

తల్లాడ మండల కేంద్రం లో ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీధర్ రాజు మరియు ఎంపీఓ సురేష్ బాబు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాల అమలులో వార్డు సభ్యుల పాత్ర కీలకమని, ఈ శిక్షణ ద్వారా వారు తమ విధులు, బాధ్యతలు, పంచాయతీరాజ్ చట్టాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ శిక్షణా తరగతులలో పలు గ్రామాల వార్డు సభ్యులు మరియు ట్రైనీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. శిక్షకులు వార్డు సభ్యులకు ప్రభుత్వ పథకాలు, గ్రామసభ నిర్వహణ, నిధుల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే.





**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,ఏప్రిల్ 6.**

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో వివిధ ఆరోగ్య సమస్యలతో సాయం కోసం దరఖాస్తు చేసుకున్న బానోత్ యామిని 16 వేలు,భూక్యా స్వప్న 39 వేలు,బుర్ర సతీష్,18 వేలు,కుమ్మర మౌనిక 10 వేల ఐదు వందలు,రంగు సారయ్య 60 వేలు,కొత్తపల్లి ఉత్తరమ్మ 15వేలు,పసుపులేటి నరసింహయ్య 23 వేల ఐదు వందలు, తక్కడపల్లి పద్మ 29 వేలు రూపాయల 8 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య,సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆకస్మిక అనారోగ్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న వారికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా ఆదుకుంటుందని కోరం కనకయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో బోడ సాయిక్రిష్ణ,వడ్డే ఉదయ్,వార్డు సభ్యులు చల్ల సురేష్,కొల్లిపాక రవి తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి నూతన తాసిల్దార్ రామ్ ప్రసాద్,కు సన్మానం.



**నేలకొండపల్లి ఏప్రిల్ 6 ప్రజా వేదిక న్యూస్**

నేలకొండపల్లి మండలానికి నూతనంగా నియమితులైన తాసిల్దార్ రామ్ ప్రసాద్,ని నేలకొండపల్లి టిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నేలకొండపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నాం బ్రహ్మయ్య, మాట్లాడుతూ తాసిల్దార్, మండల అభివృద్ధిలో భాగంగా

ప్రజలకి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా పరిష్కరించాలని. కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాస్ రావు,నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, కోనాయిగూడెం సర్పంచ్ కోటి సైదా రెడ్డి, తిరుమలాపురం సర్పంచ్ ప్రవీణ్, ఎలమంద, జిల్లా నాయకులు రేణు బాబు, పద్మారావు, చందర్ తదితరులు హాజరై నూతన ఎమ్మార్వోకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం..





**నేలకొండపల్లి ఏప్రిల్ 6 ప్రజా వేదిక న్యూస్**

ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ

నేలకొండపల్లి పొట్టి శ్రీరాములు సెంటర్లో పార్టీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా నాయకులు నున్నా రవికుమార్ బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పగతి సుధాకర్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో సంక్షేమ పథకాల వల్ల రాబోయే పది సంవత్సరాలు కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలో కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు ఎంతో క్రమశిక్షణతో పనిచేస్తున్నారని కేంద్రంలో ఎలాంటి మచ్చలేని ప్రభుత్వంగా గత 15 సంవత్సరాలుగా అధికారంలో కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నున్న రవికుమార్,ఎస్.కె షరీఫుద్దీన్ పార్టీ సీనియర్ నాయకులు భవనాసి దుర్గారావు, మండల మన్నె కృష్ణారావు మండల ప్రధాన కార్యదర్శి మల్లె పోయిన గోవిందరావు, సూర్య పల్లి జ్ఞానరత్నం, పుట్టా సత్యనారాయణ, అల్లు కృష్ణ రావు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కందరబోయిన వెంక రమణ, కొదమగుండ్ల స్వామి దాసు, తదితరులు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజాల వద్ద ఇకపై 'నో క్యాష్'..



హైదరాబాద్: జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి కేంద్ర ప్రభుత్వం కీలకమైన అప్‌డేట్ ఇచ్చింది. ఏప్రిల్ 10వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులను పూర్తిగా నిషేధిస్తున్నట్టు ప్రకటించింది. ఇకపై టోల్ రుసుమును కేవలం డిజిటల్ పద్ధతుల్లోనే చెల్లించాల్సి ఉంటుంది. ఈ మార్పులతో టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తగ్గుముఖం పడతాయని ప్రభుత్వం భావిస్తోంది. తాజా నిబంధనల ప్రకారం, వాహనదారులు టోల్ రుసుమును ఫాస్టాగ్ లేదా యూపీఐ ద్వారా మాత్రమే చెల్లించాలి. ఒకవేళ వాహనానికి ఫాస్టాగ్ లేకపోతే, యూపీఐ ద్వారా సాధారణ రుసుము కంటే 1.25 రెట్లు అధికంగా చెల్లించాల్సి వస్తుంది.

టోల్ ప్లాజాల వద్ద నగదు స్వీకరించే కౌంటర్లు పూర్తిగా మూసివేయనున్నారు. అంతేకాకుండా, టోల్ మినహాయింపు కోసం తమ గుర్తింపు కార్డులను (ఐడీ కార్డులు) చూపించే విధానానికి కూడా ప్రభుత్వం స్వస్తి పలికింది. మినహాయింపు పరిధిలోకి వచ్చే ప్రభుత్వ అధికారులు, ఇతర ప్రముఖులు సైతం తమ వాహనాలకు తప్పనిసరిగా 'ఎగ్జెంప్టెడ్ ఫాస్టాగ్' తీసుకోవాలి. ఈ ప్రత్యేక ఫాస్టాగ్ లేని వాహనాలు టోల్ చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది.